# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
8 మార్చి 2026


**కనుమరుగవుతున్న భారతీయ సంస్కృతిని సాంప్రదాయాలను కళలను కాపాడడమే తన లక్ష్యంగా పెట్టుకుని వందలాది మంది చిన్నారులకు కూచిపూడి నృత్యాన్ని నేర్పుతూ పురాతన కళలకు జీవం పోస్తున్న నృత్య కళాకారిణి బాదేల స్వప్న లత. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిని స్వప్న లత పై నినాదం అందిస్తున్న ప్రత్యేక కథనం.**

**జమ్మికుంట, మార్చి 7 (నినాదం)**

## ప్రాచీన కళలకు జీవం పోస్తున్న...
# జోష్విక నాట్య కళాక్షేత్రం

### సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడమే లక్ష్యం
### కూచిపూడి నృత్య కళాకారిని బాదెల స్వప్న లత







జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన బాదేల స్వప్న లత ఉన్నత చదువులు చదివారు. తన భర్త విద్యుత్ శాఖలో ఉన్నత స్థాయి ఉద్యోగం చేస్తున్నప్పటికీ ప్రాచీన కళలపై మక్కువతో వందలాదిమంది చిన్నారులను చేరదీసి వారికి కూచిపూడి నృత్యాన్ని నేర్పిస్తూ తన కలలను సాకారం చేసుకుంటుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తమ గురువులైన శ్రీ శాంతి మోహన్,మధు నిర్మల వద్ద చిన్నప్పటి నుండి కూచిపూడి నృత్యం లో ఓనమాలు నేర్చుకుని ఎంతో ఇష్టంగా అంచెలంచెలుగా ఎదగడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాలలో ఎన్నో నృత్య ప్రదర్శనలు ఇస్తూ ఎంతోమంది ప్రశంసలు అవార్డులు పొందడం జరిగిందని తెలిపారు. చదువుతో పాటుగా నృత్య కళను కూడా సాధన చేసి తన తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు గర్వపడేలా ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. తన వివాహం అయిన తర్వాత తన భర్త ప్రోత్సాహంతో తను నేర్చుకున్న నృత్య కళను అక్కడితో ఆపకుండా జోష్విక నాట్య కళా క్షేత్రం ద్వారా ఉత్సాహవంతులైన పిల్లలకు జమ్మికుంటలో నేర్పిస్తూ వారిచే నృత్య ప్రదర్శనలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రసిద్ధ దేవాలయాలు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆస్థాన మండపంలో జరిగిన కార్యక్రమంలో పిల్లలచే ప్రదర్శించి అంతర్ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు పొందడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే భద్రాచలం సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలోనూ, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలోనూ, శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి ఆలయంలోనూ, భువనగిరిలోని స్వర్ణగిరి ఆలయంలోనూ, వరంగల్ లో ఉన్న శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో జరిగిన బ్రహ్మోత్సవాల్లోనూ మలేషియా దేశంలో కూడా నృత్య ప్రదర్శన ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం ఎన్ టీవీ ఛానల్ వారి ఆధ్వర్యంలో జరిగే కోటి దీపోత్సవం లో ప్రదర్శన ఇవ్వడం జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని వెల్లడించారు. వీటితోపాటు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ – కూచిపూడి కళా వైభవం లో పాల్గొనడం జరిగిందని ఈ జోష్విక నాట్య కళాక్షేత్రం ద్వారా జమ్మికుంట లో 100 మంది పిల్లలకు కూచిపూడి నృత్యం నేర్పిస్తున్నానని భవిష్యత్తులో మరింత మందిని ప్రోత్సహిస్తూ ముందుకు కొనసాగుతానని ఆమె ఈ సందర్భంగా వివరించారు. తనపై నమ్మకంతో వారి పిల్లలను మా కల క్షేత్రానికి పంపించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. సంస్కృతిని ప్రతిబింబించే ప్రాచీన కళల కు ఊపిరి పోయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.





# ప్రాథమిక విద్యలో రీడింగ్ విప్లవం...
# జిల్లాలో 'ఎవ్రీ చైల్డ్ రీడ్స్'

### ప్రతిరోజు గంట రీడింగ్... 'ఎవ్రీ చైల్డ్ రీడ్స్'పై కలెక్టర్ ఫోకస్

**ఖమ్మం ప్రతినిధి , మార్చి 07:(నినాదం )**

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం మెరుగుపడేలా ఉపాధ్యాయులు కృషి చేసి విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచిం చారు. జిల్లాలో ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" కార్యక్ర మాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన అన్నారు. శనివారం కొణిజర్ల మండలం పల్లిపాడు బస్ స్టేజీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తు న్న "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యా బోధనను పరిశీలించారు. నాలుగో, ఐదో తరగతి గదుల్లో విద్యార్థులను రైమ్స్ గురించి అడిగి తెలుసుకు న్నారు. బోర్డుపై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు వ్రాసి వాటి ఉచ్చారణ, అర్థం చెప్ప గలుగుతున్నారా అని ప్రశ్నిస్తూ విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థి చదివే సామర్థ్యం పెంపొందించాలనే ఉద్దేశంతో "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకో వడం ఎంతో ముఖ్యమని అన్నారు.ప్రతి రోజు విద్యార్థులు గంటసేపు చదివే సామర్థ్యంపై అభ్యాసం చేసేలా ప్రత్యేకంగా బుక్ లెట్ రూపొందించినట్లు తెలిపారు. అందులో ఉన్న అంశాలను ఉపాధ్యాయులు తప్పకుండా అనుసరించి పిల్లల చదివే నైపు ణ్యాలను పెంపొందించాలని సూచించారు.కార్యక్రమ పర్యవేక్షణ కోసం ప్రత్యేక యాప్‌ను యూ.డి.ఐ.ఎస్‌తో అనుసంధానం చేసినట్లు తెలిపారు. దీంతో వేరుగా డేటా ఎంట్రీ అవసరం లేకుండా ప్రతి బుధవారం విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ (అక్షరాలు, పదాలు, వాక్యాలు) స్థాయిని అప్‌డేట్ చేయాలని చెప్పారు.మొదటి దశతో పాటు రెండో దశను కూడా ఉపాధ్యాయులు సమర్థంగా అమలు చేస్తే ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసు కునే స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి రోజు పాఠశాల సమయా ల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థు లకు అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొణిజర్ల తహసీల్దారు అరుణ, సీఎంఓ ప్రవీణ్ కుమార్, హెడ్‌మా స్టర్లు, ఉపాధ్యాయులు, అధికారు లు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

### 2కే రన్ లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్, మేయర్





**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 7 (నినాదం) :**

అందరి భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నగరంలో 2కే రన్ నిర్వహించారు. కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు నుంచి చేపట్టిన ఈ పరుగును కలెక్టర్ ఇలా త్రిపాఠి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ ఉమారాణి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. కంటేశ్వర్ బైపాస్ నుండి ప్రధాన మార్గాల మీదుగా పాత ఆర్డీఓ కార్యాలయం వరకు 2కే రన్ కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు. అంకిత భావం, చిత్తశుద్ధితో ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో పాల్గొనే అధికారులు, సిబ్బందిని గుర్తించి ఉత్తమ అవార్డులు అందజేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. వివిధ వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున మేలు చేకూరేలా సమర్థవంతంగా కార్యక్రమాలు అమలు చేయాలని, అందరినీ భాగస్వాములు చేయాలని సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు మంచి పేరు తేవాలన్నారు. వైద్య శాఖతో సమన్వయం చేసుకుని మహిళలు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం హెచ్.పీ.వీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్మికులకు ప్రయోజనం చేకూరేలా, వారి న్యాయమైన కోరికలు పరిష్కారం అయ్యేలా తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఆయా శాఖల వారీగా విస్తృత స్థాయిలో అమలు చేస్తూ నగర అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సదుపాయాలు మెరుగుపర్చేందుకు ప్రగతి ప్రణాళిక ఎంతో చక్కటి కార్యక్రమమని, అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించి చక్కటి పేరు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవి బాబు, తహసీల్దార్ విజయ్ కాంత్ రావు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి: సిపిఎం డిమాండ్



**గద్వాల బ్యూరో మార్చి 7 ( నినాదం )**

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి, కూలీలకు 200 రోజులు పని కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. అఖిలభారత కమిటీ మేరకు శనివారం గద్వాల మండలంలోని కొత్తపల్లి,గుంటుపల్లి గ్రామాలలో ఉపాధి కూలీలను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సమావేశాల్లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగా యోజన వి బి జి రామ్ జి అనే బిల్లును తీసుకొచ్చిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్లో మంద బలంతో, అఖిలపక్ష రాజకీయ పార్టీలతో ఏమాత్రం చర్చలు, సంప్రదింపులు లేకుండా ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి ప్రజాస్వామిక విధానాలకు పాల్పడిందని విమర్శించారు. ఉపాధి హామీ ఇకపై చట్టంగా ఉండబోదని,అది కేవలం ఒక పథకంగా మాత్రమే ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ చట్టంలో యంత్రాలను ఉపయోగించేవారు కాదని కేవలం మానవ శ్రమ మాత్రమే ఉండేదని, కానీ వీబిజిరాంజీ బిల్లులో ఉపాధిలో యంత్రాలు,యంత్ర పరికరాలను వినియోగించుకోవచ్చు అని చట్టం చేశారని, దీనివల్ల కూలీలకు పని దినాలలో కోతలు పెరుగుతాయని, ధనవంతులకు లాభాలు పెరుగుతాయని తెలిపారు.దేశంలో గ్రామీణ కూలీల ఉపాధిని దెబ్బతీయడానికి,సంక్షేమం నుండి తన బాధ్యతను తప్పించుకోవడానికి ప్రభుత్వం ఈ విధంగా చేసిందన్నారు.ఉపాధి హామీ పథకాన్ని చట్ట రూపంలో కాకుండా సంక్షేమ పథక రూపంలో అమలు చేయడం వల్ల ప్రజల ఉపాధికి హామీ ఉండబోదని, నిధుల సంఖ్యను సైతం తగ్గించారని తెలిపారు. ఉపాధి హామీకి మూడు లక్షల కోట్లు అవసరం ఉండగా కేవలం 90 వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. ఒకవైపు కూలీలకు కేటాయింపులలో కోతలు పెడుతూ మరోవైపు కూలీలకు పని దినాలు పెంచామని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి,విబిజి రామ్ జీ బిల్లు రద్దుచేసి, కూలీలకు పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, ఉపాధి కూలీలు రవి, అహ్మద్, చిన్న రాముడు, బతకన్న, మల్దకల్, సవారన్న, కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో
# ఉపాధ్యాయుల భర్తీ

### సోమవారం
### వాక్-ఇన్ ఇంటర్వ్యూ

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 7 (నినాదం)**

2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం నిజామాబాద్, కేంద్రీయ విద్యాలయం బోధన్ టౌన్‌లలో కాంట్రాక్ట్ ఆధారంగా ఉపాధ్యాయుల నియామకానికి వాక్–ఇన్ ఇంటర్వ్యూ 9 మార్చి 2026 సోమవారం నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం నిజామాబాద్ ప్రాంగణంలో జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రైమరీ టీచర్ (పీఆర్టీ), టీజీటీ (ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, గణితం,సైన్స్, సోషల్ సైన్స్), తెలుగు లాంగ్వేజ్ ఇన్‌స్ట్రక్టర్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, ఏటీఎల్ ఇన్‌స్ట్రక్టర్, వొకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, ఎడ్యుకేషనల్ కౌన్సిలర్,స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నియామకాలు పూర్తి పారదర్శకంగా జరుగుతాయని, సీటీఈటీ ఉత్తీర్ణులకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు ఉదయం 9 గంటల నుంచి ఒరిజినల్ విద్యార్హతల సర్టిఫికేట్లు, అనుభవ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలు పాఠశాల వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# ఈ నెల 8న హెచ్ పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**గద్వాల ప్రతినిది మార్చి 7(నినాదం )**



జోగులాంబ గద్వాల జిల్లాలో ఈనెల 8వ తేదీ నుంచి హెచ్ పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నుంచి 14 సంవత్సరాల బాలికలకు ఈ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమంను గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు అలంపూర్ క్రాస్ రోడ్ లోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో, అలంపూర్ సిహెచ్ సి లో ప్రారంభిస్తున్నామన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 7103 మంది 14 ఏళ్ల బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఈ వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని, సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# భూదాన్ భూమి బాధితులకు బీఆర్ఎస్ అండ





### - పునరావాస కేంద్రాల నుండి బాధితులని తరలించాలని ప్రభుత్వం కుట్ర
### మాజీమంత్రి అజయ్ కుమార్

**ఖమ్మం, మార్చి 7(నినాదం ):**

భూదాన్ భూములు నివాసాలు కోల్పోయిన బాధితులకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ భవన్లో పునరా వాసు ఉంటున్న బాయతులను ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం వస్తే అందరికీ ఇల్లు ఇస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం, పేదవాడు కష్టపడి నివాసం కట్టుకుంటే అది కూడా కూల్చేసారని ఇదేనా ఇంద్రమ్మ రాజ్యం అంటే అని ఆయన ప్రశ్నించారు. ఈ కేంద్రాల నుండి బాయతులను తరలించాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. ఎవరు అదేపదని మీ అందరికీ నేను అండగా ఉండాలని అన్నారు. అనంతరం బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిరోజు మీకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఎస్ నగర అధ్యక్షుడు నాగరాజు, కార్పొరేటర్లు నాగండ్ల కోటి,వలరాజు, కర్ణాటక కృష్ణ, తదితరులున్నారు.

# అనర్హులకు సదరం సర్టిఫికెట్లు...

### ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నకిలీ వికలాంగులు..

**జమ్మికుంట, మార్చి 7 (నినాదం)**

జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో అనర్హులైన ఎంతోమంది ప్రభుత్వాన్ని మోసం చేస్తూ వికలాంగుల పింఛన్లు పొందుతున్నారు. అర్హులైన వారు ఎంతోమంది తమకు న్యాయం చేస్తూ పింఛన్ కావాలని అధికారుల చుట్టూ తిరుగుతున్న పింఛన్ మంజూరు కావడం లేదని ఎలాంటి రోగాలు లేకున్నా అన్ని అవయవాలు సక్రమంగా పనిచేస్తున్న వారికి మాత్రం సమయానికి వికలాంగుల పింఛన్ పొందుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణంలో చాలామంది వ్యాపారులు సదరం సర్టిఫికెట్లు పొంది కొంతమంది పింఛను తీసుకుంటుండగా మరికొంతమంది మాత్రం బస్సు రైలు ప్రయాణాలకు పాసులు తీసుకుని తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. మరి కొంతమంది ఇంకొక అడుగు ముందుకు వేసి వికలాంగుల కోటాలో ప్రభుత్వాన్ని మోసం చేస్తూ గురుకుల పాఠశాలలో నవోదయ పాఠశాలలో సీట్లు సంపాదించి విద్యాభ్యాసం చేస్తున్నారు. పదోతరగతి అనంతరం కూడా వికలాంగుల సర్టిఫికెట్ జతచేసి ఇంజనీరింగ్ వరకు చదివి ప్రభుత్వాన్ని మోసం చేసిన ఘనులు ఉన్నారు. నకిలీ సదరం సర్టిఫికెట్లు పొందిన వారిలో అన్ని వర్గాల వారు ఉండడం విశేషం. లక్షలాది రూపాయల ఆదాయం ఉన్నవారు కూడా ప్రభుత్వ సొమ్మును ఎందుకు తినకూడదు అనుకున్నారో ఏమో సదరం సర్టిఫికెట్ సంపాదించి పింఛన్ పొందుతున్నారు. తినడానికి తిండి లేని ఎంతోమంది నిరుపేదలు అంగవైకల్యం ఉన్నవారు మీసేవ చుట్టూ తిరుగుతూ సదరన్ క్యాంపులో అర్హత సాధించిన వారు పింఛను రాక ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తూ పింఛను తీసుకుంటున్న వారి వివరాలు అలాగే సదరం సర్టిఫికెట్ ద్వారా బస్సు రైలు పాసు పొందిన వారి వివరాలను నినాదం సేకరిస్తుందని త్వరలోనే వాటిని అధికారుల ముందుకు తీసుకురాబోతుంది.

**అధికారులు స్పందించి నకిలీల భరతం పట్టాలి**
**సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్..**



జమ్మికుంట మున్సిపల్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సదరం సర్టిఫికెట్లు ఎలాంటి అర్హత లేకుండా పొంది కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని పొందుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని అర్హులైన వారికి పింఛన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త సిలువేరు శ్రీకాంత్ కోరారు. అన్ని అవయవాలు పనిచేసిన వారు అడ్డదారిన సదరం సర్టిఫికెట్ సంపాదించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రతినెల పింఛను తీసుకోవడం జరుగుతుందని నిజంగా అంగవైకల్యం ఉన్నవారు మాత్రం పింఛన్ కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని వెంటనే అధికారులు విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నిజమైన వికలాంగులకు చదువుకుందామంటే అవకాశాలు రాక తల్లడిల్లి పోతున్నారని కొంతమంది నకిలీ సదరం సర్టిఫికెట్లు సృష్టించుకుని వారి విద్యాభ్యాసం కొనసాగించి ఉన్నత స్థాయిలో ఉన్నారని అయినప్పటికీ వారు ఇంకా పింఛను తీసుకోవడం జరుగుతుందని అధికారులు స్పందించి వెంటనే మున్సిపల్ పరిధిలోని వికలాంగుల పెంచిన పొందుతున్న వారి డీటెయిల్స్ తీసుకొని పునర్ పరిశీలన చేస్తే బోగస్ వికలాంగులు బయటికి వస్తారని శ్రీకాంత్ అన్నారు. అధికారులు స్పందించకుంటే కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని శ్రీకాంత్ తెలిపారు.

# ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికపై స్పష్టత ఇవ్వాలి

### కాంగ్రెస్ ప్రకటించిన
### ఆరు హామీలు వెంటనే అమలు చేయాలి
### ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్
### రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి

**కరీంనగర్, మార్చి 7(నినాదం)**

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"పై స్పష్టమైన అమలు విధానం కనిపించడం లేదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి విమర్శించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ 99 రోజుల ప్రణాళిక ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలు ఏమిటో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం 99 రోజుల గడువును ఏ ప్రాతిపదికన నిర్ణయించిందో, ఈ కార్యక్రమానికి ఎంత నిధులు కేటాయించిందో ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. కేవలం ప్రకటనలతో కాకుండా అమలు చేయగల స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు, కూలీలు, యువత, మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా నీటి కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా కష్టాలు అనుభవిస్తున్నారని అన్నారు.ఈ పరిస్థితుల్లో ప్రజల అసలు సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని, కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నుంచి నీటిని అందించి రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల హామీలను అమలు చేసి సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అలాగే 99 రోజుల ప్రణాళికపై జిల్లాల వారీగా అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు.



# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, తెలంగాణ

08 మార్చి 2026


## చిత్రాంగివే వీడియో పాట ఆవిష్కరించిన సర్పంచ్ సతీష్



**కమలాపూర్ మార్చి 7 (నినాదం):** ఆడపిల్లల ఔన్నత్యాన్ని తండ్రి బిడ్డల ప్రేమను వివరించే చక్కని పాట చిత్రాంగివే అని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ అన్నారు. మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు అఖిల్ సర్దన రచించి, పాడిన పాటను అఖిల్ సర్దన యూట్యూబ్ ఛానల్ ద్వారా రూపొందించిన వీడియో సాంగ్ ను కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాల లాంటి గ్రామీణ ప్రాంత కళాకారులతో ,తండ్రి కూతురు ప్రేమను వివరించే చక్కని పాటను, రచించి పాడి వీడియో ఆల్బమ్ రూపొందించడం అభినందనీయం అని అన్నారు. చిత్రాంగివే పాటను అన్ని వర్గాల ప్రజలు ఆదరించి అఖిల్ సర్దనను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి సతీష్ ,చేనుమల్ల రంజిత్, బైరి రాజేష్, భామద్దల్లపల్లి నిఖిల్, మౌటం రాజుకుమార్, పబ్బు అశోక్, మంద చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కేసులను ఎత్తు వేయాలి



**మహదేవపూర్, మార్చి 7, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ వ్యక్తులపై పోలీసులు సుమోటో గా కేసులు నమోదు చేశారని వెంటనే ఆ కేసులను ఎత్తివేయాలని మహాదేవపూర్ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ కమిటీ చైర్మన్ కన్నబోయిన ఐలయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 19న చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించని కాటారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారని శోభయాత్రగా సాగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు సామాజిక వర్గ ప్రతినిధులు పాల్గొన్నారు అని అన్నారు. శోభయాత్ర చేసే క్రమంలో పోలీసులు ఈ విధంగా కేసులను చేయడం సోచనియమని ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించిన శోభయాత్ర నిర్వహించిన వారిపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని ఆయన ఆరోపించారు. వెంటనే కేసులను ఎత్తివేయాలని లేనిపక్షంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరిన బిజెపి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు



**అమరచింత, మార్చి 7, (నినాదం):** అమరచింత మునిసిపాలిటీ పాలకమండలి ఏర్పడి 20 రోజులు గడుస్తున్నా నేటికీ కార్యాలయంలో అధికార పార్టీకి చెందిన చైర్పర్సన్ వైస్ చైర్మన్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయలేదని బిజెపి, టిఆర్ఎస్ కౌన్సిలర్లు శనివారం కమిషనర్ నూరు నదీమ్ కు ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు 10 వార్డుల్లో చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు ఎం రాజు లక్ష్మి తిరుమలేష్ ఉషన్న విష్ణువర్ధన్ కమిషనర్ తో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు వెంటనే సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధికి దోహదపడాలని వెంటనే సమావేశం ఏర్పాటు అయ్యేటట్లు చూడాలని కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## నీటి సంరక్షణ చర్యలు చేపట్టిన చైర్ పర్సన్



**అమరచింత, మార్చి 7, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా రెండవ రోజు అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద నీటి సంరక్షణ చర్యలను చేపట్టినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్, వైస్ చైర్మన్ రాధా అరుణకుమార్ తెలిపారు. చెరువు కట్ట వద్ద జెసిబి తో మరమ్మతు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటి విలువ అవి లేనప్పుడు తెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నూరు నదీమ్, మున్సిపల్ ప్రత్యేక అధికారి రాంజీరామ్, కౌన్సిలర్ మాధవి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎస్ అరుణ్ కుమార్ నాయకులు జింక రవి మున్సిపల్ మేనేజర్ యూసుఫ్ రవి నాయక్, ఆనంద్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దీనదయాళ్ ఉపాధ్యాయ్ ప్రశిక్షణ అభియాన్..!



**పాలేరు, మార్చి 007( నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో నిర్వహించిన 'పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ ప్రశిక్షణ అభియాన్' కార్యక్రమంలో పాల్గొని, మన మార్గదర్శకులు, మహనీయులు పండిట్ జీకి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించాన బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ -2026"లో భాగంగా ఈరోజు ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లాలకు చెందిన మా అంకితభావం గల కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 16 సంవత్సరాల పాటు సంస్థాగత కార్యదర్శిగా పనిచేసిన కాలంలో, ప్రతి కార్యకర్తను సైద్ధాంతికంగా దృఢంగా, క్రమశిక్షణతో మరియు మాతృభూమి సేవకు సంపూర్ణ అంకితభావంతో ఎలా తీర్చిదిద్దారో కార్యకర్తలకు విస్తృతంగా వివరించాను. బలమైన సంస్థ అనేది కేవలం నాయకత్వంతోనే కాకుండా, సరైన శిక్షణ, నిబద్ధత కలిగిన కార్యకర్తలతోనే నిర్మితమవుతుందని ఆయన గట్టిగా విశ్వసించారు.మన పార్టీ ప్రధాన సిద్ధాంతమైన 'ఏకాత్మ మానవ దర్శన్' యొక్క శాశ్వత ప్రాసంగికతను నేను పునరుద్ఘాటించాను. ఇదే సిద్ధాంతం నేటికీ మన పార్టీ దార్శనికతకు, లక్ష్యాలకు అఖండ మార్గదర్శకంగా కొనసాగుతోంది. ఈరోజు గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో, 'స్వదేశీ', ఆత్మనిర్భర్ భారత్' సంకల్పాల ద్వారా పండిట్ జీ స్ఫూర్తినే మనం ముందుకు తీసుకెళ్తున్నాము. తద్వారా భారతదేశ స్వావలంబనను బలోపేతం చేయడమే కాకుండా, మన భారతీయ నాగరికతా విలువలను సైతం సగర్వంగా కాపాడుకుంటున్నాము. పండిట్ జీ ఆశయాలను లోతుగా ఆకళింపు చేసుకుని, వాటిని ఆచరణలో పెడుతూ.. మాతృభూమి సేవలో అంకితభావంతో పనిచేసి బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయడమే ప్రతి బిజెపి కార్యకర్త ప్రథమ కర్తవ్యం మరియు మనందరి సమిష్టి బాధ్యత అన్నారు.

## పంచాయతీ నిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డ బీఆర్ఎస్



**అశ్వాపురం, మార్చి 7(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదల చేసిన నిధులు పంచాయతీలకు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సరైన విధంగా విడుదల చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినప్పటికీ పంచాయతీలకు రావాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో పాటు పంచాయతీ కార్మికులకు జీతాలు కూడా ఆలస్యంగా అందుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు చెల్లిస్తున్న పన్నులు మరియు కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే బీఆర్ఎస్ పార్టీ తరఫున సంబంధిత అధికార కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సూదిరెడ్డి గోపిరెడ్డి, వెన్న అశోక్ కుమార్, చుంచు రామ్మూర్తి, గద్దాల రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నూనె గింజల పంటలపై రైతులకు శిక్షణ



**కోహెడ, మార్చి 07 (నినాదం) :** కోహెడ రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మా) ఆధ్వర్యంలో నూనె గింజల పంటలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి, మొక్కజొన్న పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కే.వి.కె (ఖంఖ) శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూనె గింజల పంటలు అయిన నువ్వులు, వేరుశనగ మరియు పొద్దుతిరుగుడు పంటలను జనవరి నుండి ఫిబ్రవరి మొదటి వారంలో విత్తుకోవచ్చని తెలిపారు. నువ్వులలో శ్వేతాతిల్, హిమ, జగిత్యాల తిల్ వంటి అధిక దిగుబడి రకాలను సాగు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు.వేరుశనగ పంటలో కదిరి లేపాక్షి మరియు విశిష్ట రకాలను సాగు చేస్తే అధిక దిగుబడి పొందవచ్చని చెప్పారు. విత్తనాలకు తెగుళ్లు రాకుండా ఉండేందుకు సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్‌ను కిలో విత్తనానికి 5 గ్రాముల చొప్పున కలిపి విత్తన శుద్ధి చేయాలని రైతులకు సూచించారు.అలాగే పొద్దుతిరుగుడు పంటలో సంకర రకాలను సాగు చేస్తే అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. ఈ పంటలో వచ్చే పొగాకు లద్దె పురుగు మరియు శనగ పచ్చ పురుగు నివారణకు స్పైనోసాడ్ 0.3 మిల్లీ లీటర్‌ను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. బూడిద తెగులు నివారణకు ప్రోపికోనజోల్ 1 మిల్లీ లీటర్‌ను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బందెల సుజాత కిషన్, మండల వ్యవసాయ అధికారి ఎన్. సతీష్,డీవీ శ్రీనివాస్, ఏఈఓలు శ్రీధర్ రెడ్డి, శివకుమార్, రాకేష్, రఘు మరియు రైతులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మునిసిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత



**దుబ్బాక, మార్చి 7 (నినాదం):** ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దుబ్బాక మునిసిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత అన్నారు. ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం దుబ్బాక మునిసిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని మహిళా ఉద్యోగులను, మెప్మా ఆర్పీలను, మహిళా పోలీస్ సిబ్బంది, దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళ అధ్యాపకులను పాలకవర్గం శాలువాతో సన్మానించింది. అనంతరం వారికి ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రమేష్ కుమార్, పురపాలిక వైస్ చైర్మన్ ఆస సులోచన, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భవాని, మెప్మా సిఓ రేణుక, పలువురు కౌన్సిలర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అన్ని వార్డుల్లోని మురుగు కాలువల్లో వ్యర్థాల తొలగింపు, రహదారుల పక్కన పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించడం వంటి కార్యక్రమాలను ఆయా వార్డుల కౌన్సిలర్లు చేపట్టారు. పదో వార్డులో సిసి రహదారి నిర్మాణ పనులకు చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత, కమిషనర్ రమేష్ కుమార్, వార్డు కౌన్సిలర్ బడుగు రాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**అల్వాల్, మార్చి 7 (నినాదం) :** టిఆర్ఎస్ సీనియర్ నాయకుడుడోలి రమేష్ అనురాధ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మచ్చ బొల్లారం తుల్జా భవన్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మమత రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ. అంగన్వాడి. ఆశ వర్కర్లు. మహిళలకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అల్వాల్, మార్చి 7 (నినాదం) :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అనేది పాత స్నేహితులు, గురువులను, పాత జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఒక మధురమైన సందర్భం. ఎన్నో ఏళ్ల విరామం తర్వాత. చిన్ననాటి మిత్రులు ఒకే చోట చేరి తమ యోగక్షేమాలను పంచుకుంటూ ఉపాధ్యాయులను సన్మానిస్తూ. పాఠశాల రోజు లను గుర్తు చేసుకున్నారు. అల్వాల్ సూర్య నగర్లో 1973-77 పాలిటెక్నిక్ మసబ్ ట్యాంక్ హైదరాబాద్‌లో చదువుకున్న విద్యార్థులు సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలోనాగేశ్వర రావు, ఎం పి ఎల్ మూర్తి, టి ఎల్ ఎన్ శర్మ, హరీందర్, విజయ కుమార్, జి రమేష్, నాగరాజ రావు రావు, రాఘవేందర్ రావు, ప్రభాకర చారి, శాస్త్రి, సర్వేశ్వర అనరకరరావు, కరస్వరరావు పరమేశ్వర్, మహదేవ్, నాగమయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గురుకుల నవోదయ సైనిక్ స్కూల్లో ఉచిత శిక్షణకై మాదిరి పరీక్షలు



**అమరచింత, మార్చి 7, (నినాదం):** గురుకుల, నవోదయ సైనిక్ స్కూల్లో చేరే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత శిక్షణ కొరకై ప్రవేశ ప్రతిభ పరీక్షలు నేడు సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, మీర్జా అన్వర్ బేగ్, మీర్జా అక్తర్ బేగ్, అక్షర స్కూల్ కరస్పాండెంట్ రాజ వర్ధన్ రెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆత్మకూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో, వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ అక్షర స్కూల్ పానుగల్ రోడ్డు నందు పరీక్షలు జరుగుతాయన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తమకు అందుబాటులో ఉండే సెంటర్లకు హాజరుకావాలని కోరారు. ఈ పరీక్షలో మొదటి, 2,వ టాపర్స్ గా నిలిచిన వారికి జూన్ నుండి, ఫిబ్రవరి వరకు తమ కోచింగ్ సెంటర్లలో ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. 3,వ తరగతి చదువుతున్న విద్యార్థులు గురుకుల శిక్షణకు,4వ, తరగతి చదువుతున్న విద్యార్థులు నవోదయ శిక్షణకు అర్హులని తెలిపారు. విద్యార్థులు మరిన్ని వివరాల కోసం ఈ క్రింది సెల్ నెంబర్ 9441591776,891937717,81250 21571కు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## పాఠశాలల ఆవరణలో పరిశుభ్రం



**మహాదేవపూర్ మార్చి 7, (నినాదం):** ప్రజా పాలన ప్రగతి 99 రోజుల్లో భాగంగా శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల ఆవరణలో పరిశుభ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ హసీనా భాను మాట్లాడుతూ మహాదేవపూర్ మండల కేంద్రంలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భవాని, పంచాయతీ కార్యదర్శి కల్పన, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు



**మహాదేవపూర్ మార్చి 7, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల మైనార్టీ సంక్షేమానికి కోటి 45 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు జిల్లా మైనార్టీ సంఘ ప్రధాన కార్యదర్శి ఎండి సలావోద్దీన్, కార్యదర్శి గయాస్ ఖాన్ లు కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని వారు తెలిపారు. మండల మైనార్టీ ల తరపున మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు వివరించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

## ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్ల పల్లి గ్రామ శివారులో రైతులకుఉద్యాన పంటలపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉద్యాన శాఖఅధికారి ఏ. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డ్రిప్‌పరికరాల పనితీరుపై ఫినోలెక్స్ డ్రిప్ కంపెనీ ద్వారా ప్రత్యేక శిక్షణకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ.సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉద్యాన పంటలసాగులో రైతులు పంటల వారీగా అనుసరించాల్సిన మెలకువలు యాజమాన్య పద్ధతులగురించి వివరించారు. అలాగే ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులుతక్కువ భూమిలో ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. కూరగాయలు,పండ్ల తోటలు, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటల సాగు ద్వారా మార్కెట్‌లో మంచిధర లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే డ్రిప్ సాగువిధానాన్ని అనుసరించడం ద్వారా నీటి పొదుపు జరిగి పంటల ఉత్పత్తిపెరుగుతుందని వివరించారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాడిబాబురావు మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో మట్టి పరీక్షలునిర్వహించుకోవాలని సూచించారు. అలాగే యూరియా యాప్ వినియోగంపై అవగాహనకల్పిస్తూ, అధికంగా వినియోగిస్తున్న పురుగుమందులు కలుపు మందుల వాడకాన్ని తగ్గించే విధంగా వివిధ యాజమాన్య పద్ధతులను అనుసరించాలని రైతులకుసూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్, మండల వ్యవసాయశాఖ అధికారి సారయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి దివ్య వెంకటేశ్వర్ల పల్లిసర్పంచ్, సుల్తాన్పూర్ సర్పంచ్, ఆయిల్ పామ్ ఇన్‌చార్జ్ వాసు, ఉద్యానవిస్తరణ అధికారి సురేష్, ఫినోలెక్స్ కంపెనీ ప్రతినిధి రజనీకాంత్, రైతులువడ్డే తిరుపతి, శ్రీనివాస్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## శ్రీవాణిలో 'సమ్మర్ థీమ్ డే సెలెబ్రేషన్స్




యైటింక్లయిన్ కాలనీ, మార్చి 07,(నినాదం): రామగుండం కార్పొరేషన్ పరిధిలోని స్థానిక శ్రీవాణి పాఠశాలలో వేసవి కాలాన్ని పురస్కరించుకొని సమ్మర్ థీమ్ డే సెలెబ్రేషన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవిలో నీటి ప్రాముఖ్యత పై విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వేసవి కాలంలో తీసుకోవలసిన భద్రతా జాగ్రత్తలు, ఎక్కువగా నీరు తాగడం పండ్లు తినడం, బయటకు వెళ్లేటప్పుడు క్యాప్ ధరించడం, మజ్జిగ, కొబ్బరి నీళ్ళు, పుచ్చకాయ వంటి వాటిని ఎక్కువగా తీసుకోవాలని వంటి సూచనలను చిన్నారులకు వివరించారు సూచించారు. విద్యార్థులకు వాటర్ పూల్ ఆటలు నిర్వహించారు. అలాగే వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఫ్రూట్ సలాడ్ను పిల్లలకు అందించారు. పిల్లలు ఎంతో ఆసక్తిగా ఫ్రూట్ సలాడ్న ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ని గూళ్ళ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్ మానస, ఇన్చార్జ్ అశోక్, పి.శారద, యు.శారద, ప్రసన్న, సంధ్య, పద్మ, మనిష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## గోలివాడలో ప్రజా పాలన ప్రారంభం.

**పనులపై ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్ ప్రత్యేక పర్యవేక్షణ**



**గోదావరిఖని ఫిబ్రవరి 07 (నినాదం):** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. గ్రామంలో జరుగుతున్న వివిధ పనులను పరిశీలిస్తూ, వాటి పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ శ్యాంసుందర్, కరోబార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భర్త దూరమైన..
## పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్ది



**మంచిర్యాల, మార్చి 7 (నినాదం):** సమాజంలో స్త్రీ అబల కాదు సబల అని నిరూపించడానికి ఎక్కడో వెతకాల్సిన అవసరం లేదు. నిశ్చలమైన సంకల్పంతో ముగ్గురు బిడ్డలను ప్రయోజకులను చేసి, నేడు ఎందరో మహిళలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది.మంచిర్యాల జిల్లాకు చెందిన గడ్డం సాంబయ్య, సత్తెమ్మల కుమార్తె ఉమాదేవి. మారుమూల ప్రాంతమైన పెంచికల్పేట గ్రామం రాచర్ల వెంకటేశ్వర్లుతో వివాహం జరిగింది. ప్రారంభంలో వారిద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వారి కష్టార్జితంతో మంచిర్యాలలో ఒక ఇంటిని కూడా కొనుగోలు చేశారు. అయితే, కాలక్రమేణా దంపతుల మధ్య తలెత్తిన చిన్నపాటి విభేదాలు పెద్దవై, వారి మధ్య దూరాన్ని పెంచాయి. ఫలితంగా ఇద్దరూ విడిపోవాల్సి వచ్చింది.

బంధువుల దూరం.. బాధ్యతల భారం..
భర్తతో విడిపోయిన సమయంలో పిల్లలు చాలా చిన్నవారు (సుమారు 12 ఏళ్ల లోపు). అదే సమయంలో ఆమెకు పుట్టింటి వారి నుంచి కూడా ఎటువంటి సహకారం అందలేదు. తల్లిదండ్రులు, తోబుట్టువులు అందరూ దూరమయ్యారు. ఒక పక్క చిన్న పిల్లలు, మరోపక్క సమాజం నుంచి ఎదురయ్యే సవాళ్లు.. వెరసి ఆమె జీవితం ఒక క్లిష్ట దశలో పడింది. కానీ ఉమాదేవి ఎవరి దగ్గరా చేయి చాచకూడదని నిర్ణయించుకున్నారు. చేతి కష్టమే ఆయుధంగా..ముగ్గురు పిల్లల (ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు) బాధ్యతను తన భుజాలపై వేసుకున్న ఆమె, మంచిర్యాలలో ఉన్న తన పాత ఇంట్లోనే ఒక చిన్న ఫ్లోర్ మిల్ (పిండి గిరక) ప్రారంభించారు. దానితోనేఉమాదేవి కేవలం పిల్లలను పెంచడమే కాదు, వారిని సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టారు. కుమార్తెలిద్దరికీ ఘనంగా వివాహాలు జరిపించారు. కుమారుడిని ఉన్నత చదువులు చదివించి ఉద్యోగం చేసేలా తీర్చిదిద్దారు. ఏ బంధువుల అండదండలు లేకపోయినా, ఒక తండ్రిగా, తల్లిగా తనే అన్నీ అయి ముగ్గురు బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసింది. ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదర్శంగా నిలిచింది.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
### కలెక్టర్ కె.హరిత



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 07 (నినాదం):** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లాలోని దహెగాం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, సరైన కారణం, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిత్తచెదారాలు చోటు చేసుకోవడంతో సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తానే స్వయంగా చీపురు పట్టి పరిసరాలను ఊడ్చి శుభ్రం చేశారు.

**విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి**
మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధి బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలను సందర్శించి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా, ఇలాంటి భయం లేకుండా పరీక్షలకు హాజరయ్యేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గురుకులాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాల సంబంధించిన నిర్మాణంలో ఉన్న వి.వో. భవనాన్ని పరిశీలించి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సంబంధిత గుత్తేదారు సమన్వయంతో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వైద్యసిబ్బందిపై వేటు
తాత్కాలిక ఒప్పంద పద్ధతిన పని చేస్తూ విధులకు గైర్హాజరు అయిన డాటా ఎంట్రీ ఆపరేటర్ రాబోజి ను విధుల నుండి తొలగించాలని, ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ల్యాబ్ టెక్నీషియన్స్ సందీప్, వినోద్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చాణిక్య పాఠశాల విద్యార్థులు'టాలెంట్ విస్టా' పేరుతో ఘనంగా విజ్ఞాన ప్రదర్శన








నిర్మల్ ప్రతినిధి, మార్చి 07 .(నినాదం): నిర్మల్ పట్టణంలోని చాణక్య పాఠశాల విద్యార్థులు స్థానిక రెడ్డి కన్వెన్షన్ హాల్ ఆవరణలో "టాలెంట్ విస్టా" పేరుతో విజ్ఞాన ప్రదర్శనను శనివారం అత్యంత ఘనంగా, అందరిని ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్పర్సన్ అప్పాల కావ్య విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇటువంటి విజ్ఞాన ప్రదర్శనలు ఎంతో దోహద పడతాయని ఆమె కొనియాడారు. పాఠశాల డైరెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం పై ఆసక్తి పెంచుకొని భవిష్యత్తులో రాణించాలని, సర్ సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. వందకు పైగా ప్రయోగాలను ప్రదర్శించి,ఇటువంటి విజ్ఞాన ప్రదర్శనను జిల్లాలోనే మొట్టమొదటిసారిగా నిర్వహించడం ఇదే మొదటిసారి. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా ఛేదించి ప్రపంచ విను వీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధృవతార సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ (సివి రామన్) అయితే చాణక్య విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం పై ఆసక్తి పెంచుకొని భవిష్యత్తులో రాణించాలని వక్తలు సూచించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన సైన్స్ మరియు సోషల్ వర్కింగ్ మోడల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, నాటక ప్రదర్శనలు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, పెరుగుతున్న కాలుష్య నివారణ మార్గాలు, ఆధునాతన సాంకేతిక అభివృద్ధి, ఆరోగ్య సూత్రాలపై చిన్నారులు తమ మేధస్సుకు పదును పెట్టి అద్భుతమైన నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులు తాము తయారుచేసిన ప్రాజెక్టుల పనితీరును అతిథులకు వివరించిన తీరు వారిలోని శాస్త్రీయ దృక్పథాన్ని చాటి చెప్పింది. ఆ ప్రాంగణమంతా విద్యార్థుల ఆవిష్కరణలతో, శాస్త్రీయ ఆలోచనలతో విజ్ఞాన గనిని తలపించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అప్పాల కావ్య, ప్రముఖ స్త్రీ వైద్యనిపుణురాలు చంద్రిక, ఈ - డాక్ కో - ఆర్డినేటర్స్ అనామిక, అభిశాంత్, లావణ్య అమృత జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, పాఠశాల డైరెక్టర్లు సి.హెచ్ వెంకట్ రెడ్డి, టి. ప్రమోద్ రావు, ఏ. ప్రభాకర్, కే. శంకర్, ప్రిన్సిపాల్ ఏ. హరీష్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో చెన్నూరు మున్సిపాలిటీ
**పలు వార్డుల్లో సిమెంటు రోడ్డు ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ పనులు ప్రారంభం..**

**చెన్నూర్ మార్చి 07(నినాదం)** చెన్నూర్ మున్సిపల్ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో 18.5 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పెద్దింటి పద్మా, ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చెన్నూరు పట్టణంలో సిమెంటు రోడ్డు ఇక్కడైతే లేదో అక్కడ కచ్చితంగా మంత్రి వివేక్ వెంకట స్వామి సహకారంతో రోడ్డు పనులు ప్రారంభం చేయడం జరుగుతుందని అన్నారు మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తూ ముందుకు కొనసాగుతున్నమని తెలిపారు అనంతరం చెన్నూర్ మున్సిపాలిటీ ఆరవ వార్డు పద్మానగర్ లో శ్రావణి సునీల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్



నాయకపు వినయ్ నూతన ఇందిరమ్మ ఇల్లు పనులకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నాయకపు వినయ్, తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ సుద్ధపెల్లి సునీత, మూడవ వాడు కౌన్సిలర్



అంబటి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు రేగళ్ల భూషణ్ శర్మ, పెద్దింటి శ్రీనివాస్, సుశీల్ కుమార్, మల్లేష్ బాణేష్, సలీం,చింతల శ్రీనివాస్,పెండ్యాల శ్రీకాంత్, పేరాల సుదర్శన్, గుండేటి మధుకర్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయండి: కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, మార్చి 07.(నినాదం):** ఖానాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిపై ఆమె సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్, రహదారులు-భవనాల (=ఒదీ) శాఖల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, కల్వర్టులు, వంతెనల పనుల్లో జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. అటవీ శాఖ అనుమతులతో ముడిపడి ఉన్న పనుల కోసం వెంటనే 'పరివేశ్'



పోర్టల్‌లో దరఖాస్తులు సమర్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఖానాపూర్ పట్టణ పరిధిలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూముల రక్షణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సమగ్రంగా సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్కారు భూములను కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. అటవీ క్లియరెన్స్ విషయంలో అధికారులు వేగంగా స్పందించాలని, అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలన్నా తాను చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. పనుల పురోగతిలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఘనంగా మహిళా మహిళా దినోత్సవం వేడుక
## వితంతు మహిళల గౌరవార్థం కీలక నిర్ణయం


**నిర్మల్ ప్రతినిధి, మార్చి 07 (నినాదం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లను మరియు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ, మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టే ప్రతి అభివృద్ధి పని శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో వితంతు మహిళలను భాగస్వామ్యం చేస్తామని ఆమె వెల్లడించారు. రాజకీయ భాగస్వామ్యం అంటే కేవలం ఓటు హక్కుకు మాత్రమే పరిమితం కాదని, అన్ని రంగాల్లో మహిళలు క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆమె ఆకాంక్షించారు. ప్రస్తుత కాలంలో ప్రభుత్వ, ప్రైవేటు మరియు సామాజిక సేవా రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా, అంతకంటే మిన్నగా రాణిస్తున్నారని కొనియాడారు. ప్రతి తల్లి తన పిల్లల చదువు పట్ల ప్రత్యేక



శ్రద్ధ చూపాలని, విద్యావంతులైనప్పుడే సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడం సాధ్యమవుతుందని వివరించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మేనేజర్ మారుతి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొని మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు అవగాహన కల్పన

నిర్మల్ ప్రతినిధి, మార్చి 07 (నినాదం): ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు శనివారం, పట్టణంలోని హోటల్ మారుతి ఇన్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం గురించి వివరాలను లబ్ధిదారులకు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రుణాల పథకాలు అన్నిటిని అర్హులైన వారు సద్వినియోగపరుచుకొని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఉన్నతికి ఎన్నో రకాలైన పథకాలను అమలుపరుస్తున్నాయని అన్నారు. పేద ప్రజలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వ్యాపారంలో ఎదిగేలా ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని చెప్పారు. ఈ పథకాల ద్వారా లబ్ధిదారులు ఉపాధి పొందడమే కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించేలా ఎదుగుతారని తెలిపారు. ప్రభుత్వాలు అందించే పథకాలకు సంబంధించి అవసరమైన మెలుకువలు నేర్చుకోవాలని సూచించారు.




ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇండియన్ పోస్ట్స్ మేనేజర్ వీరస్వామి, పోస్టల్ ఇన్స్ పెక్టర్ రాజేంద్ర యాదవ్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మేనేజర్ దినేష్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ రుణాల ద్వారా ఆదాయ అభివృద్ధి
### జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 07 (నినాదం) ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంలో రాయితీ రుణాల ద్వారా ఆదాయ అభివృద్ధి జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆహార పరిశ్రమ స్థాపించుకోవచ్చని, 35 శాతం రాయితీ అందించి 65 శాతం బ్యాంకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు 100 యూనిట్లు కేటాయించడం జరిగిందని, అర్హత గల స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆధార్, పాన్, వ్యాపార చిరునామా, బ్యాంకు ఖాతా, మొబైల్ నంబర్, ఈ మెయిల్, వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన వివరాలతో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. పోర్టల్ లో నూతన రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ వివరాలు నమోదు చేయాలని, వ్యాపార సంస్థ వివరాలు, చిరునామా, బ్యాంకు వివరాలు, ఎన్.ఐ.సి. కోడ్ వివరాలు నింపాలని, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ నమోదు పూర్తి అయిన తర్వాత ప్రభుత్వ ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. పూర్తి వివరాలతో సమీప మండల సమాఖ్య కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## మహిళా ఉద్యోగులందరూ క్రీడల్లో పాల్గొనాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, మార్చి 07. (నినాదం):** మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో మహిళా ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో, కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన క్రీడ పోటీలను, శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా ఊపడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, మహిళలందరూ ప్రతిరోజు క్రీడలను ఆడాలని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళా ఉద్యోగులకు లెమన్ స్పూన్, క్యారం బోర్డ్, చెస్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కాల్వ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం
**మహిళా ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులకు సన్మానం**



నిర్మల్ ప్రతినిధి(దిలావర్పూర్) మార్చి 07.(నినాదం): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కాల్వ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మహిళా శక్తిని చాటేలా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల పంచాయతీ అధికారి (పీూా), ఉప సర్పం చ్, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో విద్యార్థినిలతో కలిసి గ్రామ సర్పంచ్ గారిని, అలాగే పాఠశాల మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అద్వితీయమని, ప్రతి రంగంలోనూ మహిళలు రాణిస్తుండటం గర్వకారణమని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల స్థాయి అధికారులు, గ్రామ నేతలు మాట్లాడుతూ, మహిళలకు గౌరవం ఇవ్వడం మన సంప్రదాయమని, విద్యార్థి దశ నుంచే బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు మరియు గ్రామ పంచాయతీ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి..ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, మార్చి 7(నినాదం):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన కల్చరల్ స్పోర్ట్స్ యాన్యువల్ డే వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచిన వారిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొని జీవితంలో అన్ని రంగాల్లో ముందుండి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కక్కిరాల రమేష్, టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, కేవీ సత్యనారాయణ, పగడాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



